ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 21 । ఆగస్టు । 2025 । పేజీలు 6

# ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి) విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విధులు నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు గణపతి పై పోక్సో కేసు నమోదైనట్లు ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే పలువురు విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు, చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి విచారణ చేపట్టారు. అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తేలడంతో ఉపాధ్యాయుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేశారు.

# ఎరువుల కోసం రైతుల బారులు

బీబీపేట్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ) బీబీపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ప్రభుత్వం నుండి వచ్చే ఎరువులు రాకపోవడంతో ప్రైవేట్ దుకాణాల వద్ద ఎరువుల కోసం రైతులు బారులు తీరారు. ప్రభుత్వం సకాలంలో ఎరువుల పంపిణీ చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు అధికారులు చొరవ తీసుకొని సకాలంలో ఎరువుల పంపిణీ చేయాలని రైతులను ఆదుకోని రైతుల కష్టాలు తీర్చాలని న్యూస్ టుడే తో విన్నవించారు.







# బీమా సొమ్ము కోసం కన్నతల్లిని కడతేర్చిన కొడుకు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు20(ప్రజాజ్యోతి) నవ మాసాలు మోసి కని పెంచిన తల్లిని ప్రమాద బీమా సొమ్ము కోసం హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది.ఎస్సై భార్గవ్ తెలిపిన వివరాల ప్రకారం..... తాండూరు గ్రామానికి చెందిన చాకలి రాజు అనే యువకుడు ఆత్మకూరు గ్రామానికి చెందిన పల్లె రవిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి హత్య చేసేందుకు పాల్పడి హత్యాయత్నం కేసులో రిమాండ్ కు వెళ్లిన ముద్దాయిలను మూడు రోజులపాటు పోలీసులు కస్టడీకి తీసుకొని విచారించగా మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈ సంవత్సరం జనవరి 9వ తేదీన చాకలి రాజు తన తల్లి అయిన జమున(46) ను రాళ్లతో తలపై ఉద్దేశపూర్వకంగా కొట్టగా తీవ్ర గాయంతో మృతి చెందిందని,తన తల్లి అక్రమ సంబంధం కొనసాగిస్తుందని వాటిని మానుకోవాలని పలుమార్లు హెచ్చరించిన మారక పోవడంతో, తన తల్లిపై పలు బీమా కంపెనీలో 80 లక్షల ప్రమాద బీమా ఉండడంతో డబ్బుకు ఆశాపడి తల్లిని హత్య చేసి ప్రమాదవశాత్తు మరణించినట్లు సృష్టించామని, పోలీసుల విచారణలో హత్య చేసినట్లు తెలపడంతో కేసు తిరిగి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.



# రాజకీయాలలో యువత ముందుండాలి

బిక్కనూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండలానికి చెందిన జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధి గంగుల రవీందర్ బుధవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ ని దోమకొండలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఇందులో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ.. గంగుల రవీందర్ భిక్కనూరు మండలంలో చేసిన పలు అభివృద్ధి పనుల పట్ల మండలంలోని యువతను చైతన్య పరుస్తున్నందుకు, ఏ అధికారుల ప్రలోభాలకు లొంగకుండా ఏకతాటిపై వెళ్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించాడు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికలలో మరియు రాష్ట్ర రాజకీయాలలో యువత చురుకుగా పాల్గొనాలని, రాష్ట్ర అభివృద్ధికి యువత ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, బి ఆర్ ఎస్ పార్టీకి యువతే మూల స్తంభాలుగా నిలబడాలని, ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పెరుమల భూపాల్, గోసు సతీష్ పాల్గొన్నారు.

## కార్లను కిరాయికి తీసుకుని నకిలీ నెంబర్ ప్లేట్లతో అమ్మే ముఠా అరెస్ట్

2




## నీటిముంపు నివారణకు శాశ్వత చర్యలు

4



## భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

5

# కార్లను కిరాయికి తీసుకుని నకిలీ నెంబర్ ప్లేట్లతో అమ్మే ముఠా అరెస్ట్



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20.(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఉప్పల్వాయి ప్రశాంత్ గౌడ్ మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చద్ర.తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇయాజ్ అను వ్యక్తి అతని అనుచరులైన మరో ఆరుగురు వ్యక్తులతో కలిసి ఫేస్బుక్ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కార్లు అమ్ముతామని నమ్మించి సెల్ఫ్ డ్రైవింగ్ కోసం కార్లను కిరాయికిచ్చే వ్యక్తుల నుండి కార్లు కిరాయికి తీసుకుని వాటి యొక్క నెంబర్ ప్లేట్ మార్చి ఫేక్ నెంబర్ ప్లేట్ పెట్టి కార్ల యొక్క ఒనర్ల పేరుతో డూప్లికేట్ ఆర్సి, డూప్లికేట్ ఆధార్, ఇతర కార్డులు తయారు చేసి కార్లను అమ్మి లక్షలలో డబ్బులు తీసుకుని మరల అట్టి కార్లను దొంగిలించి తిరిగి అట్టి కార్లను ఒనర్లకు ఇచ్చివేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ ఫోన్ నెంబర్ లను మారుస్తూ తప్పించుకు తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులు కలిగిన గ్యాంగ్ ( హాబిచువాల్ అపెండర్స్) ను ఛేదించుటకు ఈ కేసులో ఏఎస్పి, కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి పరారీలో ఉన్న ఆరుగురు నిందితులను పట్టుకొని కేసును చేదించడం జరిగిందన్నారు. నిందితుల రంగారెడ్డి జిల్లా గోపి నగర్,శేరిలింగంపల్లి మండలం మహమ్మద్ ఇయాజ్, రంగారెడ్డి జిల్లా, శాంతినగర్ కాలనీకి చెందిన మహమ్మద్ జాహీద్ అలీ, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పృథ్వీ జగదీష్, సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు రామచంద్రపురం బీరంగూడ కు చెందిన రాచర్ల శివకృష్ణ, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం నికి చెందిన కర్ణకోట సాకేత్, ఆలీ ( పరారీలో ఉన్నాడు) స్వాధీన పరచుకున్న సొత్తు వివరాలు ఇనోవా కారు, ఒక ల్యాప్ టాప్ , ఎర్టిగా కారు 10 మైక్రో సిమ్ కార్డులు, బాలెనో కారు, ఖాళీ చిప్ కార్డ్ లు, 15 మొబైల్ ఫోన్ లు, ఫోర్జరీ చేసిన ఆర్ సి లు,

కారు జిపిఎస్ పరికరము పై తెలిపిన వాటిని స్వాధీన పరచుకుని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయనైనది. ఈ నేరస్తులు ఇంతకు ముందు 1) శంకర్పల్లి ,2) మంచాల ,3) అంబార్ పేట్ ,4) రామచంద్రపురం ,5) చందానగర్ ,6) మియాపూర్, 7) అత్తాపూర్ పోలీసు స్టేషన్ కేసులలో నేరస్తులు గా ఉన్నారు.ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని కేసుని చేధించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. ఎస్.రామన్, మాచారెడ్డి ఎస్సై ఎస్.అనిల్, కానిస్టేబుళ్ సుభాష్ రెడ్డి ,సిద్దిరాములు, శ్రీకాంత్, ఐటీ సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పిఎస్ సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు.

## ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ అన్నారు. బాన్సువాడ ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమయ్యారు. సంస్థ ఆదాయాన్ని పెంచే మార్గాలు, ఖర్చులను తగ్గించే చర్యలపై సలహాలు సూచనలు ఇచ్చారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జ్యోత్స్న డిప్యూటీ రీజనల్ మేనేజర్ మధుసూదన్, బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ

భిక్కనూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా వైద్యాధికారి యమీమా మరియు వైద్యాధికారి దివ్య ప్రజలకు అవగాహన కల్పిస్తూ...ర్యాలీ నిర్వహించడం జరిగింది. 18 శతాబ్దంలో మలేరియా వ్యాధి ముమ్మరంగా వ్యాప్తి చెంది ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందని, ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో తెలుసుకోవడానికి అనేకమంది శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. అంతుచిక్కని మహా వ్యాధిని అనాఫిలిస్ అని ఆడదోమ కుట్టడం వల్ల సంక్రమిస్తుందని, రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త 1897 ఆగస్టు 20వ తేదీన కనుక్కున్నారు. ఈ విషయాన్ని ఈరోజు భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, దోమ పుట్టకుండా, దోమ కుట్టకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,దాని ద్వారా మనం డెంగ్యూ మలేరియా రాకుండా ఆరోగ్యంగా ఉంటామని ప్రజలకి అవగాహన కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 108 అంబులెన్స్ కి పరిశీలించి అందులోని అన్ని పరికరాలు సరిగా ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. అదేవిధంగా మెరుగైన తక్షణ ఆరోగ్య సేవల కోసం అంబులెన్స్ ని వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 20 పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహేందర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆయన భారత దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, దేశాన్ని టెక్నాలజీ పరంగా అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ%ొ% భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఇక రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి, విద్య, టెలికాం, రక్షణ, వాణిజ్య, సంస్కరణలు ప్రవేశ పెట్టారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, నాయకులు వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గయాజోద్దీన్, చెన్న లక్ష్మణ్, సజ్జదుల్లా, బిట్ల సురేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో రాణించాలి



భిక్కనూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి సందర్శించారు. విద్యార్థులకు బేస్ లైన్ టెస్టులలో సాధించిన ప్రగతి గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాటలు అర్థమవుతున్నాయా అని అడిగి తెలుసుకు న్నారు .ఐదవ తరగతి విద్యార్థుల గణితం మరియు తెలుగు విషయాల మీద విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల కార్యచ రణ, రికార్డ్స్ నిర్వహణ పనితీరును పరిశీలించారు. పాఠశాలలోని కనీస వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా విద్యార్థులకు సరైన బోధన చేస్తున్నారా లేదా అనే విషయాల పట్ల సూచనలు చేశారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 20 సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎడ్ కానిస్టేబుల్ సత్తయ్య అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రములో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ ఆదేశాలతో అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. సెల్ ఫోన్లు, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## క్రీడాకారులకు టీ-షర్టులు అందజేత

గాంధారి, ఆగష్టు 20 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ నుండి కొత్తగూడెంకు కబడ్డీ, వాలీబాల్ గేమ్స్ ఆడటానికి వెళ్తున్న రెండు క్రీడా బృందాలకు శ్రీ సాయి హాస్పిటల్ తరపున బుధవారం రోజున మాజీ సర్పంచ్ యాదవ్ శ్రీ సాయి టీ-షర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు కొత్తగూడెంలో ఆటలలో గెలుపొంది జిల్లాలోని గాంధారి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన సంరక్షణ బీమా శిబిరం

గాంధారి ఆగష్టు 20(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో బుధవారం రోజున కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన జన సంరక్షణ సురక్ష జీవిత బీమా శిబిరానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెనరా బ్యాంక్ జి.ఎం. కళ్యాణ్ ముఖర్జీ మాట్లాడుతూ, ఆర్థికంగా స్థిరపడటానికి బీమా ఎంతగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా, కామారెడ్డి జిల్లా ఐకెపి ఐబి డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి డ్వాక్రా సంఘంలో ఉన్న మహిళా సభ్యులు తప్పనిసరిగా పొదుపు చేయడం, తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించడం, మరియు సురక్షిత జీవిత బీమా కలిగి ఉండడం అత్యంత అవసరమని ఆయన చెప్పారు. ఈ చర్యలు మహిళలకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో గాంధారి ఏపిఎం ప్రసన్నకుమార్, సిసిలు కాంతి రెడ్డి, భూమన్న, బొల్లారం రాజయ్య, కాసర్ల రాజు, పాపిరెడ్డి, రాజేశ్వర్, అంజయ్య, ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌస్ ఖాన్, మండల కార్యదర్శులు లక్ష్మి, సుజాత, పుష్పలత, భార్గవి, సప్న, సర్వాపూర్ రాజు, నిర్మల, శ్రీనివాస్ గౌడ్, ప్రభావతి తదితర బ్యాంకు ఉన్నత శ్రేణి అధికారులు, మరియు గ్రామాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం

గాంధారి ఆగష్టు 20 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో బుధవారం రోజు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్బిఐ సీజీఎం చిన్మాయ్ కుమార్, జీఎం శ్రీపద్ రావు, ఏజీఎం రాములు, హెడ్ ఆఫీస్ సీజీఎం చంద్రశేఖర్, హైదరాబాద్ సర్కిల్ జీఎం కళ్యాణ్ ముఖర్జీ, నిజామాబాద్ రీజినల్ హెడ్ వినోద్ బాబు, డీపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రధానమంత్రి జనధన్ ఖాతాలు, రీ-కేవైసీ ప్రక్రియ, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ప్రయోజనాలను గ్రామస్తులకు వివరిస్తూ, ప్రజలు వీటిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణ, సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గండివేట్ కెనరా బ్యాంక్ మేనేజర్ బి.ఎల్. నరసింహ, బ్యాంక్ సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, ఎస్-ఎస్టి జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజశేఖర్, మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం

### మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 20 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభమయ్యాయని పెద్ద కొడపగల్ మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. పెద్ద కొడపగల్ మండలంలో అంజనీ తాండ,సీతారాంతండాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం కానున్నాయి.ఈ రెండు పాఠశాలల్లో నాలుగు సంవత్సరాల పైబడిన విద్యార్థినీ విద్యార్థులకు యుకేజిలో అడ్మిషన్లు జరుగుతున్నాయి.కావున ఆయా తండాలో తల్లిదండ్రులు నాలుగు సంవత్సరంల పైబడిన విద్యార్థుల్ని ఆయా పాఠశాలలో యూకేజీలో చేర్పించగలరని కోరుచున్నాము. ఈ అవకాశాని వినియోగించుకోవాలని కోరారు.

## కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు గృహజ్యోతిని అవకాశం కల్పించాలి



ఎల్లారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) నూతన రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ బుధవారం రెండోవ వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెండవ వార్డ్ సభ్యులు మహేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనేక మంది నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కొత్త రేషన్ కార్డులు జారీ చేసినవారికి ప్రభుత్వం నిరుపేదలకు అందజేస్తున్న గృహ జ్యోతి పథకానికి అర్హత కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. గతంలో నిరుపేదలైనప్పటికీ చాలామందికి రేషన్ కార్డులు లేకపోవడం వల్ల గృహజ్యోతి పథకానికి దూరమయ్యారు. అయితే ఇటీవల నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం జారీ చేస్తున్న తరుణంలో అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకానికి అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారిని కోరడం జరిగింది. తమ ఉన్నతాధికారులు విద్యుత్ అధికారులతో సంప్రదించి లబ్ధిదారులకు గృహజ్యోతి పథకంలో అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

### ఎంఈఓ ఆనంద్ రావు

రామారెడ్డి ఆగస్టు 20( ప్రజా జ్యోతి) హరిత ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం రామారెడ్డి మండలకేంద్రంలో హై స్కూల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర, దేశానికి అందించిన సేవలు, మరియు టెక్నాలజీ అంశం పై ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది. 1. భవిత జడ్.పి.హెచ్.ఎస్ మద్దికుంట. 2. వారధిని, జడ్.పి.హెచ్.ఎస్ రెడ్డిపేట్, 3. రాంచరణ్, గర్ల్స్ రామారెడ్డి, వేదాశ్రీ జెడ్పిహెచ్ఎస్ గిద్ద లో కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు హరిత ఫౌండేషన్ హైదరాబాద్ అధికార ప్రతినిధి మంజూర్ హుస్సేన్, హై స్కూల్ టీచర్స్, శ్రీనివాసన్, మనోహర్, రాజలింగం, బాలరాజు, విష్ణు , కృష్ణ ప్రసాద్ ,ఖాసీం, లత, సిఆర్పి మహమూద్ సురేఖ, మౌనిక పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించండి

రామారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల మోషంపూర్ గ్రామా అమ్మకుంట నీటి తొ నిండి తూములు వర్షం నీరు వరద ప్రవాహం తో నీటి పరిమాణం పెరిగి చుట్టుపకాల వరి పంట పొలాలు నీటమునిగాయి. అరుగలం పండించిన పంట గంగ పాలు కావడం తో రైతులు కన్నీరు పెడుతున్నారు. కష్టకాలం లో ప్రభుత్వం ఆదుకొని పంట నష్టపరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. గత మూడు సంవత్సరాలనుండి ఇలా జరుగుతుంది. అని వారికి పంట నష్టపరిహారం ఇవ్వాలని మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు,దత్తాద్రి, రైతుల పక్షాన జిల్లా నీటి పారుదల అధికారి మల్లేశం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.


## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినాన్ని విజయవంతం చేద్దాం

ఎల్లారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని మానవ విద్య వనరుల కేంద్రంలో ఎల్లారెడ్డిశాఖ పీఆర్ టీయూటీఎస్ మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షన్ విద్రోహదినం పేరిట సెప్టెంబర్ 1న టీఆర్ టీయూటీఎస్ ఆధ్వర్యంలో చేపట్టి మహాధర్నకు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల లక్షలాదిమంది ఉద్యోగుల జీవిత భద్రత ప్రశ్నార్థకంగా మారిందని మండిపడ్డారు. దేశంలో నాలుగు రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరణ జరిగిందని గుర్తుచేశారు. మరో రెండు రాష్ట్రాలు ఇది వరకే ప్రకటించిన నేపథ్యంలో మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల విద్యాధికారి రాజులు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినయ్, రాష్ట్ర సహాధ్యక్షులు కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాకీర్, మహేష్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వడ్డే వెంకటేశ్వరరావు, సముద్రాల వెంకటేశ్వరరావు, శివ నరసింహారావు, సత్యనారాయణ, విఘ్నేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అటవీశాఖ వారి నష్టపరిహారం అందజేత

రామారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని డివిజన్ కామారెడ్డి పరిధిలో గల అడవికి సంబంధించిన ఎఫ్డిఓ కామారెడ్డి మరియు ఆర్డీవో, కామారెడ్డి సమక్షం లో అటవీ జంతువు దాడి వల్ల చనిపోయిన పశు యజమానులకు నష్ట పరిహారము అంధజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎఫ్డిఓ, కామారెడ్డి మాచారెడ్డి ఆటవీ ప్రాంతం లో పులి సంచరిస్తున్నందున పశువుల కాపర్లు ఎవరు కూడా అటవీ ప్రాంతము లోనికి ప్రవేశించకూడదు అన్నారు. అటవీ జంతువు వల్ల ఎదైనా పశువు చంపబడినట్లు నిర్ధారణ అయితే అటవీ శాఖ తరుపున తగు నష్టపరిహారం అందజేయడం జరుగుతుంధి అని పశు యజమానులు ఎవరు కూడా అటవీ జంతువులకి హాని తలపెట్టకూడదని అన్నారు.కార్యక్రమంలో ఎఫ్డిఓ , కామారెడ్డి పివి రామకృష్ణ , ఆర్డీవో కామారెడ్డి, ఎఫ్ ఆర్ వో మాచారెడ్డి రమేష్, ఎఫ్ఆర్ఓ వేణు భరన్, రామకృష్ణ, ఫరూఖ్, ఎఫ్ బి ఓ శరత్ చంద్ర, స్వప్న, మహేశ్వరి పాల్గొన్నారు.





## బాధితులను పరామర్శించిన కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి రూరల్ 20 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి తిమ్మక్ పల్లి గ్రామాలలో పలువురిని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు బిఆర్ఎస్ కార్యకర్త సాయిలు ఇటీవల మృతి చెందడం తో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భార్య ఇందిరకు పది వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలాగే బక్క మల్లయ్య దుబ్బాక ఎల్లవ్వ సకలీ లక్ష్మీ చనిపోవడం తో వారి కుటుంబాలను పరిమర్శించారు తిమ్మక్ పల్లి గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన కవలలు రామ లక్ష్మణ్ లు కుటుంబం ను పరామర్శించి వారి తండ్రి నర్సింలు కు ఆర్థిక సహాయం అంద జేశారు గొల్ల గంగయ్య జిల్లేడు లక్ష్మీ కూడా మృతి చెందారు వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ ప్రేమ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు గూడెం బాలరాజు మాజీ సర్పంచ్ కొత్త రాజు పాత అన్మన్లు చిందం మల్లేష్ గండ్ల శ్రీను కదరీ మల్లేష్ బలమల్లు సిద్ధం స్వామి ఎంకపల్లి మహిపాల్ లక్ష్మీ నర్సింలు రాజయ్య పద్మ రెడ్డి సకలి శ్రీను కొప్పుల సుదర్శన్ మళ్ళీ గంగయ్యా డైరెక్టర్ పోచయ్య మచ్చ గణేష్ మచ్చ గంగాధర్ బిఆర్ ఎస్ కార్య కర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీడీ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

### దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు

రామారెడ్డి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ కామారెడ్డి మొదటి జిల్లా మహాసభ రామారెడ్డి మండల కేంద్రంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో జరపడం జరిగింది ఈ యొక్క మహాసభకు ముఖ్యఅతి థిగా బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన వేతన ఒప్పందం తేదీ 30 4వ నెల 2024 తో ముగిసింది. ఈ కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి పెరిగిన ధరలను తట్టుకొని జీవనం కొనసాగించాలంటే వేతనాలు పెరగాలి తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. అందులో కామారెడ్డి జిల్లాలో సుమారు 60 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారు ఇతర పరిశ్రమల కార్మికుల వేతనాల కంటే అతి తక్కువగా బీడీ కార్మికుల వేతనాలు ఉన్నాయి అన్నారు. ఈ పరిశ్రమలో బీడీలు చుట్టే కార్మికులకు చేతినిండా పనిలేదు రోజు సగం పని మాత్రమే దొరుకుతుంది కొన్ని బీడీ ఫ్యాక్టరీలలో నాలుగు రోజుల నుండి పది రోజుల లోపు గానే పని దినాలు ఇస్తున్నారన్నారు అదేవిధంగా బీడీ ప్యాకింగ్ చేసే బీడీ ప్యాకర్లకు ఉత్పత్తి తగ్గడం వల్ల చేతినిండా పని లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు వయసు నుండి ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ 600 నుండి 1000 లోపు గానే వస్తుంది బీడీ రంగంలో పనిచేసే అన్ని కేటగిరీలకు చెందిన కార్మికుల కుటుంబం గడవడం చాలా భారంగా మారిందన్నారు. కనీస వేతనాలు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించి జీవో విడుదల చేయాలన్నారు కానీ దశాబ్దాలు గడిచిన జీవోలు విడుదల చేయడం లేదు 2010 సంవత్సరంలో 32 రోజులు బీడీ




కార్మికులు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 41ని విడుదల చేసి ఏజమాన్యాల ఒత్తిడికి తలకి జీవన్ అమలు చేయకుండా పెండింగ్ పెడుతూ జీవో నెంబర్ 81ని విడుదల చేశారు మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు వ్యవసాయ కూలీలకు మట్టి పని చేస్తున్న కూలీలకు సైతం ప్రతిరోజు 500 రూపాయలకు తక్కువ కాకుండా కూలి ఇస్తున్నారు నైపుణ్యంతో పనిచేసి బీడీలు చుట్టే కార్మికులకు వేయి బీడీలకు 200 రూపాయలు దాట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీడీ కార్మికులు ఆందోళనలు చేసి కార్మిక సంఘాలతో ఒత్తిడి చేసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆరా కొరగా కొంత వేతనాలు అగ్రిమెంట్ ద్వారాపెంచుకుంటున్నారు. తప్ప రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం లేదు బీడీ కార్మికులకు కనీస వేతనాలను ధరలను అనుగుణంగా సవరించి జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది బీడీ కార్మికులకు చేతినిండా పని కనీసం రోజుకు 1000 బీడీల చొప్పున నెలకు 26 రోజుల పని దినాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు చెప్పిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా ఆంక్షలు లేకుండా చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి జీవన భృతి నెలకు 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేకపోతే కార్మిక లోకాన్ని పెద్ద ఎత్తున ఏకం చేసి ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ సత్య జిల్లా నాయకులు ఎస్ కిషోర్ అనీష్ రేణుక నరసవ్వ శశికళ గోపాల్ మురళి బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామానికి ఆదర్శం డాక్టర్ సూర్నార్ బాలాజీ



జుక్కల్ రూరల్ఆగస్టు 20 ప్రజా జ్యోతి జుక్కల్ మండలంలోని లాడేగాం గ్రామానికి చెందిన యువకుడు సూర్నార్ బాలాజీ ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన 84 వ స్నాతకోత్సవ సమావేశంలో ఇస్రో చైర్మెన్ డాక్టర్ వి.నారాయణ గారి చేత పి హెచ్ డి డాక్టరేట్ పట్టాను అందుకొన్నాడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ సమకాలీన ఉపన్యాసాలలో మానవీయ విలువలు హిందీ విభాగంలో డాక్టరేట్ పొందడానికి 5 సంవత్సరాలు గైడ్ గా వ్యవహరించినటువంటి ప్రొఫెసర్ అఫ్జర్ ఉన్నీసా బేగం తల్లిదండ్రులు అంగద్ రావ్ పాటిల్ , రుక్మిణి బాయి భార్య యశోద లకు కృతజ్ఞతలు తెలుపుతూ వాళ్ళకి ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ చదువుకోవాలని సంకల్పం ఉన్న యువత కష్టాలను ఇష్టంగా మార్చుకొని చదివితే సాధించండి ఏది ఉండదని ఈ డాక్టరేట్ పట్టాను వారి తల్లిదండ్రులకు అంకితం ఇస్తున్నాను తెలిపాడు. తమ గ్రామానికి చెందిన యువకుడు డాక్టరేట్ పట్టాను పొందడం తమ గ్రామానికే గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు.

## దివ్యాంగ పిల్లలకు వైద్య పరీక్షలు

గాంధారి ఆగష్టు 20(ప్రజాజ్యోతి ) గాంధారి మండల పరిధిలోని దివ్యాంగ పిల్లలకు ఆగష్టు 26 నాడు వైద్య శిబిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుందని మండల విద్యాధికారి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 0 నుండి 14 సంవత్సరాల దివ్యాంగులకు ప్రత్యేక నిర్ధారణ శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని పరిసర ప్రాంత దివ్యాంగ బాలబాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ నిర్ధారణ శిబిరంలో దివ్యాంగులకు కావలసిన ఉపకరణాలను నిర్ధారించి అందజేస్తామని ఆయన వెల్లడించారు. దివ్యాంగులు వారి వెంట తీసుకురావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యు డి ఐ డి కార్డు, రేషన్ కార్డ్, 2 ఫొటోలు, తీసుకొని ఉన్నత పాఠశాల ప్రాంగణానికి ఉదయం 9 గంటల వరకు రావాలని కోరారు. మరింత సమాచారం కావాలంటే ఈ నెంబర్ కు పెంటయ్య 8008070900,శ్రీనివాస్ 9948648358,విజయ్ 9948383291,సాయన్న 9912540402 కాల్ చేసి సంప్రదించండి అని తెలిపారు.

## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

సిరికొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 1 తేదీన పిఆర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను బుధవారం సిరికొండ మండల విద్యాశాఖ అధికారి రాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాములు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 తేదీ తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు సిపిఎస్ ను రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొజిరామ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, దయాసింగ్ రవీందర్ సాయికుమార్ గోపి మండల కార్యదర్శి సంతోష్ రామ్ చందర్ తదితరులున పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 20. బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు బుధవారం బాన్సువాడ పట్టణ%శీ% లో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు భారత టెలికాం, ఐటీ రంగ విప్లవానికి నాంది పలికిన మహనీయుడు, నవోదయ విద్యాలయాల స్థాపకుడు, దివంగత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్ , కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలీక్ , కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ ఎజాజ్ , మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ ,మాజీ సర్పంచ్ గంగుల గంగారం , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ , మాజీ కౌన్సిలర్లు హకీమ్ , నందకిషోర్ , లింగం ,మాజీ వార్డ్ మెంబర్ జమీరుద్దీన్ , ప్రదీప్ పటేల్ , రవీందర్ , మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే రమేష్ గారు,మైనార్టీ నాయకులు అజీమ్ , షాహబ్ ,రఫీఉల్లా , బిట్ల సూరి , కొట్టంలో గంగాధర్ , బోడ భాస్కర్ ,రవి ,గౌస్ ,ఇలియాస్ ,అతిక్ , డాక్టర్ అబ్బాస్ , శివ ,అరఫాత్ ,వెంకట్ రెడ్డి , తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటాం

**-ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**



నాగిరెడ్డిపేట్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): గత వారం రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో మంజీరా నది పరివాహక ప్రాంతంలో మునిగిన పంట పొలాలను వల్ల నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.బుధవారం మండలంలోని మంజీరా తీర ప్రాంతంలో చినూరు, నాగిరెడ్డిపేట్, బంజారా, వెంకంపల్లి తైతర గ్రామంలో పర్యటించి నీటి మునిగిన పంటలను పరిశీలించి వివరాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా సింగూర్ ప్రాజెక్ట్ నుంచి మంజీరా నదిలో భారీగా వరద నీరు వచ్చి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చేరుతుందని సుమారుగా 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుందని,అంతే స్థాయిలో వరద నీటిని వరద గేట్ల ద్వారా విడుదల చేస్తున్నట్టు వారు తెలిపారు.అయినా కానీ పంట పొలాలు నీటిలో మునిగి ఉన్నాయని వెంటనే రాష్ట్ర చీఫ్ ఇంజనీర్,కామారెడ్డి జిల్లా సీఈ, నిజాంసాగర్ ప్రాజెక్ట్ డీఈఈ లతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కోరారు.తక్షణ చర్యగా అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. పంట పొలాల్లో నుంచి నీటి ప్రవాహం తగ్గిన తర్వాత నష్టాన్ని అంచనా వేసి రైతుల వివరాలను వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అధికారుల నివేదిక ఆధారంగా ప్రభుత్వానికి నివేదించి పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### 1.25 కోట్లతో మంజీర నది ప్రక్షాళన.

మంజీర నదిలో పూడికను తీసేందుకు 1కోటి 25 లక్షలతో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనను ప్రభుత్వంకు పంపించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలోఆర్డీవో పార్థ సింహారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రావు,డీఈఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి సాయికిరణ్,ఏఈ అక్షయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీదర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,నాయకులు వెంకట్ రాంరెడ్డి, విక్రాంత్ రెడ్డి,సంజీవులు,శ్రీరాంగౌడ్,సురేందర్ గౌడ్,హన్మంత్ రెడ్డి,దేవకుమార్, సుధాకర్,నగేష్,మధు,హైమద్,సాయాగౌడ్,షాహిద్ పాషా,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తాళ్ల రామడ్గులో నూతన రేషన్ కార్డులు పంపిణీ

సిరికొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం తాళ్ల రామడ్గు 48 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అలాగే 242 మార్పులు చేర్పులు చేసిన రేషన్ కార్డులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశానుసారంతో పంపిణీ చేశామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ నెట్ సేవలు తెచ్చింది రాజీవ్ గాంధీ

**సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి**

సిరికొండ ఆగస్టు 20( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో ఈరోజు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. అనంతరం పార్టీ అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ. తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశానికి అతి చిన్న వయసులో ప్రధాని కావడం చాలా గర్వించదగ్గ విషయం, ఇందిరా గాంధీ బ్యాంకులు జాతీయం చేస్తే, రాజీవ్ గాంధీ ఇప్పుడు ఉన్న ఇంటర్నెట్ సేవలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. 1984లో ప్రధాని పదవి చేపట్టిన నాటి నుండి ఐదు సంవత్సరాలు బీద బడుగు బలహీన వర్గాల వారందరికీ మంచి పథకాలన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీదే అని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ మర్చిపోలేదు. ఎస్సీ ఎస్టీ మహిళా రిజర్వేషన్ చేసిన ఘనత రాజీవ్ గాంధీ దే అని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను భావితరాలకు అందించేలా కొనసాగిద్దామని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, ఏఎంసీ డైరెక్టర్లు రిక్క ముత్తన్న, సంపత్ రెడ్డి, కిషన్ కేత్ మండల అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, రూరల్ ఓబీసీ అధ్యక్షుడు నరేష్ మండల ఓబీసీ అధ్యక్షుడు గ్యామ శోభన్, న్యావనంది గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి కింది నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్ రాజ్ సాయన్న, గొల్ల జనార్ధన్, మామిడి కింది మైపాల్, చేపూరి రాజేందర్ గౌడ్, లియాకత్, కొందూర్ రామ్ రెడ్డి, బోయిడి పండర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**



నాగిరెడ్డిపేట్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి నాగిరెడ్డిపేట మండలంలోని వరద ముంపు గురైన పంట పొలాలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాటూర్ మసాన్ పల్లి తాండూర్, బంజారా తండా గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు .అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండలం వరద నీరు ఉధృతికి గురైందని,మంజీరా నది పరివాహక గ్రామాల్లో గల పంట పొలాలు ఐదు రోజులు నుంచి వరద నీరు పంట పొలాల్లో ఉండడంతో పంట నష్టం భారీగా జరిగిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, ఆపద సమయంలో ప్రజలకు అండగా ఉండకుండా రైతుల సమస్యలను గాలికి వదిలేసి అధికారం అనుభవిస్తున్నారని ఏద్దేవా చేశారు. గతంలో ఇంతకంటే ఎక్కువ భారీ వరదలు వచ్చిన వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి 24 గంటల్లో సమస్యను పరిష్కరించామని వారు పేర్కొన్నారు. సుమారు 3వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని నష్టపరిహారం రైతులకు అందించే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,నాయకులు దుర్గా రెడ్డి,మురళి,వెంకట్ రెడ్డి,మోతే శ్రీనివాస్, %ఎ%సంతోష్ గౌడ్,వంశీ గౌడ్,కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండలి వారు తప్పకుండా నిబంధనలు పాటించాలి

**డి.జేలు పూర్తిగా నిషేధం ఎలాంటి అనుమతులు లేవు**

**మండపల వద్ద కరెంటు తీగలతో జాగ్రత్త**

**వర్షం సందర్భంగా మండపంపైన పాల్దిన్ కవర్స్ వాడాలి**

**రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలి**

**నిజామాబాద్ జిల్లా గణేష్ మండళ్ల వారు పాటించవలసిన జాగ్రత్తలు**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**



సిరికొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలనుఎవరికి,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను.

గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను.

ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హైఫిడిలిటి ( హైఫై ) సౌండ్సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలువహించాలి. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పై బడిన వృద్దులు ఉంటారు. మరియు చదువుకునే విద్యార్ధులకు ఆటంకము కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సౌండ్ 12 %ణవఎఱఎవశ్రీం% దాటి ఉండరాదు. రాత్రి 10: గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి. లేని యెడల చట్టరిత్య చర్యలు తీసుకొనబడును.డి.జే లు పూర్తిగా నిషేదం సుకోవాలి. మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఎ.సి.పి ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126- 59700 కు తెలపాగలరు. ప్రతీ గణేష్ మండలి వద్ద ఉదయం వేళలో మరియు రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్ల ను మండలి వద్ద ఉంచవలెను. పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి కనబడవలెను. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండాచూసుకోనవలయును.ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు." అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారంతెలియజేయాలి

మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి. గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను . ( పై భాగంలో రేకులు, ప్లాస్టిక్ కవర్లతో ఏర్పాటు చేయాలి. వర్షపు నీరులోపలికి రాకుండా ఉండడం కోసం )గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి.గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్ధతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫద్దెట్లను మాత్రమే వాడాలి. గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు ఫైర్ బాల్స్ సమకూర్చుకోవాలి.యువకులు కోపతాపాలకు వెళ్లకుండా " సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి.ఎటువంటి " రూమర్స్ (పుకార్ల) ను నమ్మరాదు.ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు.వీలైనంతవరకు మట్టి మరియు తక్కువ ఎత్తుగల గణపతులను ప్రోత్సాహించండి. పర్యావరణాన్ని కాపాడండి. నిర్వాహకులు మండపాలదగ్గర వచ్చే భక్తులను "క్యూ"లో నిలబెట్టవలెను. వారి వాహనాలను పద్దతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను.గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను.గణేష్ మండళ్ల వద్ద" పేకాట ఆడరాదు. గణేష్ ఉత్సవాలలో" టపాసుల" నిషేదం గలదు. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథాన్ని) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు.ప్రతీ రధనికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి.నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి.ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు "దొంగతనాలకు ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగ్రత్త వహించాలి.నిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. పర్మీషన్ తీసుకొనవలెను నిమజ్జనం రోజు వారి వారి అనుకూలానుసారం" బావులలో చెఱువులలో కాలువలలో లేదా గోదావరిలో మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహన్ని వేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను. నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ గణేష్ నీ నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా ఇంటికి చేరుకోవలెను.కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెఱువులో లేదా నీటి గుంతలలో గణేష్ నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే ప్రొక్లేన్స్" ద్వారా పెద్ద పెద్దగా మట్టి తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దీగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి.అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనంచేసే సమయంలో ఎవ్వరు కూడా విన్యాసాలు చేయకూడదు. సెల్ఫోన్తో సెల్ఫీలు దిగవద్దు.వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదము జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను. ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించాలని నిజామాబాద్ సిపి సాయి చైతన్య జిల్లాలో గణేష్ మండలి వారికి తెలిపార..

# భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

**పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం పనుల పరిశీలన

ఆర్మూర్,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) ఆలూరు మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కల్లడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇఇఇఇఇఇఇఇకలెక్టర్ తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగానే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, గర్భిణీల నమోదు, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం కలెక్టర్ కల్లడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, టెక్నికల్ విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల హెచ్.ఎం నాగరాజును ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో ఏవైనా కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించారా? అని ఆరా తీశారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం ఉన్న పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ మిగిలి ఉన్నప్పుడే, కొత్త స్టాక్ తెప్పించుకోవాలని ఎరువుల గోడౌన్ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణ చర్యల గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించేలా చూడాలని, తద్వారా పంచాయతీకి ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు. ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ రమేష్ ను ఆదేశించారు. ఆలూరు లో

నూతనంగా చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ ఎం.గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.



# జరగబోయే ఎలక్షన్ లో యువత రాజకీయాల్లోకి రావాలి



ఇందల్ వాయి: మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని బీసీలకు 42 శాతం ఖరారు చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు యువత రాజకీయాల్లోకి ముందంజు ఆలోచనలతో మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలి అనే ఆలోచనతో యువత అన్ని రంగంలో రాజకీయాల్లోకి రావాలి అభివృద్ధి బాటలో మన గ్రామాన్ని మనమే బాగు చేసుకోవాలి ఓటుకు నోటు అనే మాటకు సమాధి కట్టాలి ఇప్పుడున్న సమాజంలో నోటు ఇచ్చి, ఓటు వేయించుకునేవాడు తన డబ్బులను తాను సంపాదించుకునేంతవరకు అభివృద్ధి అనే మాటకు కిలోమీటర్ దూరంలో ఉంటాడు ఎన్నో సంవత్సరాలుగా తమ గ్రామాల్లో ఉన్న నాయకులను ప్రజలు నమ్మొద్దు యువతకు అవకాశం ఇచ్చి అభివృద్ధికి నాంది పలకాలి పంచాయితీ రాయుళ్లు మన గ్రామాల్లో ఎంతోమంది ఉంటారు కేసుల్లో వసూళ్లు చేసే మోసగాళ్లు ఎంతోమంది ఉంటారు మీ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కొందరు అధికారులతో చర్చించి మీ దగ్గర ఉన్న డబ్బులను లాగే మిమ్ములను గులాం చేసే వారు కొందరు ఉంటారు అలాంటివారిని కూడా నమ్మొద్దు అవకాశాలు రాజకీయపరంగా ఇవ్వద్దు, అలా కాకుండా మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామనే యువతలకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించాలి అప్పుడే అభివృద్ధి బాటలో మన గ్రామం నిలుస్తుంది మన, గ్రామాన్ని చూసి పక్క గ్రామాలు కూడా మన గురించి, చెప్పుకోవాలి అభివృద్ధి అంటే అది అనే స్థాయికి మనం ఎదగాలి అంటే యువత రాజకీయాల్లోకి రావాలి, ఎవడు వచ్చి మన గ్రామాన్ని బాగు చేయడు మనమే మన గ్రామాన్ని బాగు చేసుకోవాలి ఓటుకు నోటు బీరుకు బిర్యానీకి ఓటు వేసి మీ పిల్లల భవిష్యత్తును తాకట్టు, పెట్టకండి అభ్యర్థులు ఎందరో ఉంటారు నిజాయితీగల యువకుడికి ఓటు వేసి మీ గ్రామ అభివృద్ధికి తోడ్పడండి. రాజకీయాల్లోకి రాకముందు వారి యొక్క ఆస్తులు ఏంటో గ్రామస్తులు తెలుసుకొని రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారి యొక్క ఆస్తులు రెట్టింపు అవుతున్నాయి రాజకీయాల్లోకి రాకముందు పాడు పడ్డ బైక్ పై తిరిగేవాడు నేడు పదవులు అయిపోయిన తర్వాత కార్లలో తిరుగుతున్నాడు, రాజకీయాల్లోకి రాకముందు ఆ వ్యక్తి నిన్ను పదే పదే పిలుస్తాడు పలకరిస్తూ ఉంటాడు పదవిలోకి వచ్చిన తర్వాత ఆయన రాజకీయ నాయకుడు గనుక నువ్వు 10 సార్లు పిలిచిన కూడా పలకడు అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటు అమ్ముకోకుండా అభివృద్ధి కోసం ఆలోచించి వేయండి, మీ గ్రామాల్లో సిసి రోడ్లు సిసి డ్రైనేజీలు మంచినీటి సరఫరాలు చెత్తకుప్పలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఇంకా అలాగే ఉంది మీ ఊరు నీ నువ్వే బాగు చేసుకోవాలి నీ తలరాతన నువ్వే మార్చుకోవాలి అంటే ఒక నిజాయితీగల వ్యక్తిని ఓటు వేసి గెలిపించండి అభివృద్ధికి తోడ్పడండి

## రూరల్ యూత్ అధ్యక్షుడు మహేందర్ ను పరామర్శించిన హరికెల నర్సారెడ్డి



సిరికొండ ఆగస్టు 20( ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ రూరల్ యూత్ అధ్యక్షుడు మహేందర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి. తూంపల్లి గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవల వాళ్ల అన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అరికెల నర్సారెడ్డి బుధవారం మహేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకుని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో తూంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, డిసిసి డెలిగేట్ చెలిమెల నర్సయ్య, మాజీ జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్, బండారి నరేష్, మోతే నవీన్ రెడ్డి, బాలరాజ్ నాయక్, సిరిపురం గంగారెడ్డి మగిడి రామ్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, తిరుపతి, గురుకుల పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ లింగం, తదితరులు పరామర్శించారు.

## ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు, కుర్చీల వితరణ

ఎడపల్లి ఆగస్ట్ 20(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఐడిబిఐ బ్యాంకు నిజామాబాద్ , లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి సంయుక్త ఆధ్వర్యంలో బెంచీలను, కుర్చీలను అందజేశారు. ఐడిబిఐ బ్యాంక్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 20 డ్యూయల్ డేస్కులు, 3 టేబుల్ లను, ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు కుర్చీలు, విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్ అందజేశారు.

## మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ



రెంజల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి): సెప్టెంబర్ 1 తేదీన పిర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను బుధవారం రెంజల్ మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 తేదీ తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు సిపిఎస్ ను రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ , తహెర్, అపర్ణ,రాజశ్రీ,కృష్ణ, శంకర్, శ్రీరాం, అయూబ్ తదితరులున పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డుల పంపిణీ

సిరికొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో 30 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశామని గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి కింది నరేందర్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులం కలిసి పంపిణీ చేశామని అన్నారు. రేషన్ కార్డు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన పథకాలు చాలా బాగున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ ఏఎంసి డైరెక్టర్ ముత్తెన్న, మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ వీర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, గొల్ల జనార్దన్, మామిడి కింది మైపాల్, గంగాధర్, యూత్ కాంగ్రెస్ నడికుడ సాగర్, తేజ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



మాక్లూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) ఆలూరు మండలం కల్లడి గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని అని మాజీ ఉపసర్పంచ్ నీలగిరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సిరికొండ మహేష్ కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి,విద్య,టెలికం, రక్షణ, వాణిజ్య సంస్కారణలు ప్రవేశపెట్టారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## బస్టాండ్ లో కంట్రోలర్ లేక అవస్థలు

సిరికొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో బస్టాండ్ లో కంట్రోలర్ లేక నానా అవస్థలు పడుతున్న ప్రయాణికులు. ఇప్పటివరకు బస్టాండ్ కంట్రోలర్ గా చేసిన ఔట్సోర్సింగ్ వారిని ఈనెల 13వ తేదీ నుండి తీసి వేశారని తెలిసింది. వారి స్థానంలో ఎవర్ని నియమించకపోవడంతో ప్రయాణికులు నాన్న అవస్థలు పడుతున్నారు. వచ్చిన బస్ కండక్టర్ షార్ట్ ఎక్కడ రాయాలో తెలువదు. బస్సు ఎన్ని గంటలకు వస్తుంది ఎన్ని గంటలకు పోతుంది అనే టైమింగ్స్ తెలవకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ లో ఉన్న చీపర్ ను అడిగితే నాకేం తెలియదని అంటున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. కంట్రోలర్ ను నియమించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులు తెలిపారు.